

కరీంనగర్‌లోని టవర్‌వద్ద దుర్గాదేవీ శోభాయాత్ర



గంగాధర: ర్యాలపల్లిలో అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

# నేత్రపర్వంగా దుర్గాదేవీ నిమజ్జనం

- శోభాయమానంగా అమ్మవారి శోభాయాత్ర
- మంగళ హారతులతో స్వాగతం పలికిన భక్తులు



కరీంనగర్‌రూరల్: దుర్శేడ్‌లో అమ్మవారి శోభాయాత్రను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 24 : దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా పూజలందుకున్న అమ్మవారి విగ్రహాలను మంగళవారం నేత్రపర్వంగా నిమజ్జనానికి తరలించారు. ఇందులో భాగంగా, టవర్ వద్ద ప్రతిష్ఠించిన దుర్గాదేవీ విగ్రహాన్ని అందంగా అలంకరించిన వాహనంలో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలతో స్థానిక వ్యాపారులు, యువత చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అలాగే, నగరంలో ప్రతిష్ఠించిన పలు దుర్గా దేవీ విగ్రహాల శోభాయాత్ర కనుల పండువగా నిర్వహించారు. అనంతరం దుర్గాదేవీ విగ్రహాలను మానకొండూర్, కొత్తపల్లి, చింతకుంట, దుర్శేడ్, బొమ్మకల్ చెరువుల్లో నిమజ్జనం చేశారు. కాగా, దుర్గాదేవీ శోభాయాత్ర, నిమజ్జనం సందర్భంగా సీపీ సుబ్బారాయుడు నేతృత్వంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. రాజీవ్‌చౌక్, పాతబజార్, తెలంగాణ చౌక్, మంకమ్మతోట, మంచిర్యాల చౌరస్తాలో పికెటింగ్ ఏర్పాటు చేశారు.

గంగాధర, అక్టోబర్ 24: మండలంలోని 33 గ్రామాల్లో సోమవారం దుర్గామాత నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసి, అలంకరించిన వాహనంలో అమ్మవారి విగ్రహాలను ఉంచి శోభాయాత్ర నిర్వహించగా, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. శోభాయాత్రలో చిన్నాపెద్ద తేడా లేకుండా నృత్యాలు చేశారు. అనంతరం స్థానికంగా ఉన్న చెరువులు, కుంటలు, వరద కాలువలో నిమజ్జనం చేశారు.

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 24: కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడ్ గ్రామంలోని వేణుగోపాల స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గా మాత శోభాయాత్రను సర్పంచ్ గాజుల వెంకటమ్మ, ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్‌రావు ప్రారంభించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో అమ్మవారిని భక్తులు ఊరేగించారు. మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. దుర్గాభవానీ మాలధారణ భక్తులు గ్రామంలో భజన చేస్తూ, భక్తిభావంతో అమ్మవారిని ఊరేగించారు. ఈ కార్యక్రమంలో దుర్గాభవానీ మాలధారణ భక్తులు వేముల రాంచంద్రం, రాజ్‌కమల్, మల్లేశ్, బుర్ర రమేశ్ గౌడ్, శివ, రమేశ్, సతీశ్, ఆంజనేయులు, కొండగట్టు, తదితరులు పాల్గొన్నారు.



గంగాధర: మధురానగర్‌లో అమ్మవారి శోభాయాత్ర

## బాధిత కుటుంబాలకు పరామర్శ



కొండాయపల్లిలో బాధిత కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర, అక్టోబర్ 24: మండలంలోని కొండాయపల్లి, ర్యాలపల్లి గ్రామ పరిధిలోని కుర్మపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను సోమవారం ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇక్కడ ఎంపీటీసీ అట్ల రాజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఆముదాల రమణారెడ్డి, గ్రామస్తులు ఉన్నారు.

## కానిస్టేబుల్ సస్పెన్షన్

రాంనగర్, అక్టోబర్ 24: గంగాధర పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ కే శ్రీనివాస్‌కు బ్లూకోల్ట్స్ విధులు కేటాయించారు. అధికారుల ఉత్తర్వులు పాటించకుండా, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు విధులకు గైర్హాజరవుతున్నందున విచారణ జరిపి మంగళవారం సస్పెండ్ చేసినట్లు సీపీ సుబ్బారాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనరేట్‌లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న అన్ని స్థాయిల అధికారులు క్రమశిక్షణతో చట్టానికి, ఎన్నికల నియమావళికి లోబడి పని చేయాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

### జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్

### సాయిబాబా పుణ్యతిథి వేడుకలకు హాజరు.. పూజలు

జగిత్యాల టౌన్, అక్టోబర్ 24: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. సాయి పుణ్యతిథిని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని కృష్ణానగర్ సాయిబాబా ఆలయం, శ్రీ గుట్ట రాజరాజేశ్వరస్వామి ఆలయంలోని సాయిబాబా విగ్రహాలకు పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు అల్లె గంగాసాగర్ ప్రేమలత, సత్యం, బాలె లత-శంకర్, గుట్ట రాజేశ్వరస్వామి పూజారి జగదీశ్వర్, నాయకులు నాగుల కిషన్‌గౌడ్, మానాల కిషన్, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి ఎమ్మెల్యే సంజయ్ పరామర్శ

జగిత్యాల పట్టణ బీఆర్ఎస్ నాయకులు, 28వార్డు కౌన్సిలర్ పద్మావతి భర్త మేక పవన్ ప్రమాదవశాత్తు గాయపడగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్, నాయకులు డిష్ జగన్, ప్యాక్స్ చైర్మన్ సాగర్ రావు, తదితరులున్నారు. జగిత్యాల పట్టణం సుతారిపేటకు చెందిన రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ ఎంఏ రావుఫ్ మరణించగా ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట కోఆప్షన్ సభ్యులు రియాజ్ మామ, అమీన్ ఉల్ హసన్, ప్యాక్స్ చైర్మన్ సాగర్ రావు, మహమ్మద్ ఖాన్, మొయిన్, జమీల్, శాజి ఫిరోజ్, అఫ్సర్ ఖాన్, మిసాక్ అహ్మద్, మైనార్టీ నాయకులు తదితరులున్నారు.

## ఆలయానికి మినీ వాటర్ ఫ్రిజ్ అందజేత

సారంగాపూర్, అక్టోబర్ 24: పెంబట్ల శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మద్దుట్ల గ్రామానికి చెందిన పాలకుర్తి గిరిధర్ అనే భక్తుడు ఆలయానికి మినీ వాటర్ ఫ్రిజ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మినీ వాటర్ ఫ్రిజ్‌ను అందజేయగా, భక్తుడిని ఆలయ అధికారులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్లు రజనీకాంత్, రవి, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సవరణలతో వయోవృద్ధులకు భరోసా

జగిత్యాల టౌన్, అక్టోబర్ 24: తెలంగాణ ప్రభుత్వం ఇటీవల సీనియర్ సిటిజన్స్ రక్షణ చట్టంలో చేసిన పలు సవరణలు వయోవృద్ధులకు భరోసా కలిగించాయని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో దసరా సమ్మేళనం నిర్వహించారు. అనంతరం సీనియర్ సిటిజన్లకు వివిధ యువజన మహిళా సంఘాల ప్రతినిధులకు వయోవృద్ధుల రక్షణ పోషణ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. టాస్కా జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సదస్సులో గౌరిశెట్టి విశ్వనాథం, బొల్లం విజయ్, పీసీ హన్మంత్‌రెడ్డి, ఎండీ యాకుబ్, బొబ్బాటి కరుణ, వెల్మల ప్రకాశ్‌రావు, పూసాల అశోక్‌రావు, కొయ్యడ సత్యనారాయణ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

జగిత్యాల, అక్టోబర్ 24 : జగిత్యాల రూరల్ మండలం వెల్దుర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఎంపీటీసీ అభ్యర్థి కండ్లె మల్లయ్య ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మల్లయ్య ఆధ్వర్యంలో బొమ్మెన రవి, సుతారి పవన్, 30 మంది యువకులు కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరగా, పార్టీ కార్యాలయంలో డాక్టర్ సంజయ్ కుమార్ నాయకులకు కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు దావ సురేశ్, సర్పంచ్ ప్రవీణ్, మాజీ సర్పంచ్ ఆనంద్ రావు, నాయకులు శేఖర్, రాంకిషన్ ఉన్నారు.

## సంజయ్ కుమార్‌ను గెలిపించండి

జగిత్యాల రూరల్, అక్టోబర్ 24: పట్టణంలో మంగళవారం జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్‌కు మద్దతుగా జగిత్యాల ఎంఐఎం అధ్యక్షుడు యూనస్ నదీం, కౌన్సిలర్ రజియొద్దీన్ తదితరులు ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని, ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం చేశారు. నాయకులు ఇలియాస్, జహుర్ ఖాన్ పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఆటో స్టోర్ దగ్ధం

పెగడపల్లి, అక్టోబర్ 24: మండలంలోని మద్దులపల్లి ఎక్స్ రోడ్డు వద్ద షార్ట్ సర్క్యూట్‌తో తోడేటి అనిల్‌కు చెందిన మెకానిక్ షాప్, ఆటో స్టోర్ దగ్ధమైంది. అనిల్ తెలిపిన వివరాల ప్రకారం. సోమవారం విజయదశమి సందర్భంగా దుకాణంలో పూజ చేసి, క్లోజ్ చేసి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. రాత్రి షార్ట్ సర్క్యూట్ కావడంతో ఆటో స్టోర్‌లో సామగ్రి కాలిపోయి రూ. లక్ష వరకు నష్టం జరిగినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.



గజ్జల కాంతంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కుల, ప్రజా సంఘాల నాయకులు

## గజ్జల కాంతంకు సత్కారం

తెలంగాణచౌక్, అక్టోబర్ 24: ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ గజ్జల కాంతం ను నగరంలోని శ్వేత హోటల్‌లో మంగళవారం కుల, ప్రజా సంఘాల నాయకుడు జీఎస్ ఆనంద్, గౌడ సంఘం నాయకుడు రమేశ్ గౌడ్, బషీర్, మహ్మద్, శుక్రొద్దీన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడానికి వచ్చే నెల 4న నగరంలో ప్రజాగర్జన పేరిట భారీ బహిరంగ సభను నిర్వహించడానికి కృషి చేస్తున్న గజ్జల కాంతం సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ ఆవిర్భావ వేడుకలు

మారుతీనగర్, అక్టోబర్ 24: మెట్‌పల్లి ప్రజల సమైక్య పోరాట ఫలితమే రెవెన్యూ డివిజన్ ఆవిర్భావం సాధ్యమైందని సాధన కమిటీ అధ్యక్షుడు తోకల సత్యనారాయణ అన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ పార్కులో మెట్‌పల్లి రెవెన్యూ డివిజన్ ఆవిర్భావమై 8వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్వీట్లు పంచిపెట్టి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు నాంపెల్లి గట్టయ్య, గుంటుక గంగాధర్, తోగిటి అంజయ్య, గురిజెల రాజారెడ్డి, గుంటుక సదాశివ్, పుల్ల రాజాగౌడ్, దేవలింగం, నారాయణ పాల్గొన్నారు.